


అధికారులతో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న

యాచారం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న, కారోబార్ లింగంలను తక్షణమే తొలగించాలని లిఖిత పూర్వకంగా చౌదర్‌పలి గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇంటి రిజిస్ట్రేషన్ (ఆస్తి విలువ తెలిపే) పత్రం ఇవ్వకపోవడంతో గురువారం ముక్కెర మధుసూదన్ అనే వ్యక్తి పురుగులు మందు తాగిన ఘటనపై శుక్రవారం డీఎల్‌పీవో సాధన, ఎంపీవో శ్రీలత గ్రామస్థుల సమక్షంలో విచారణ జరిపారు. ఈ సందర్భంగా వారు పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులతో పాటు పంచాయతీ కార్యదర్శితో విడివిడిగా మాట్లాడి వివరాలు తీసుకున్నారు.

డబ్బులు తీసుకొని కూడా పని చేయలేదు

కార్యదర్శి జ్యోత్స్న నిర్లక్షంతో తమ బిడ్డ పురుగుల మందు తాగారని అతడికి ఏం జరిగినా ఆమె బాధ్యత వహించాలని బాధితుడి కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఏ పని చేయాలన్నా ఆమె డబ్బులు డిమాండ్ చేస్తారని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన వద్ద రూ.3,500 తీసుకుందని, అయినా పని చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటుందని గోదాసు రాములు అనే వ్యక్తి అధికారులకు వివరించారు. కాగా, అతని వద్ద కేవలం రూ.2,100 మాత్రమే తీసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి అధికారులకు వివరించారు. ఇలా చాలా మంది గ్రామస్తులు ఆమెపై పలు ఆరోపణలు చేశారు.

కలెక్టర్‌కు నివేదిస్తాం

విచారణ అనంతరం డీఎల్‌పీవో సాధన విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్తులు డబ్బులు ఎవరికి ఇవ్వరాదని, డబ్బులు తీసుకుంటే తక్షణమే అందుకు తగిన రశీదు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయ రికార్డులు కూడా తనిఖీ చేశాను. విచారణ నివేదికను కలెక్టర్‌కు నివేదిస్తానని తదుపరి చర్యలు కలెక్టర్ తీసుకుంటారని వెల్లడించారు. కాగా, గున్‌గల్ పంచాయతీ కార్యదర్శి శోభారాణికి చౌదర్‌పల్లి అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఎంపీడీవో నరేందర్‌రెడ్డి తెలిపారు. విచారణ అనంతరం డీఎల్‌పీవో సాధన, ఎంపీవో శ్రీలత బాధితుడు మధుసూదన్ ఇంటి కొలతలు తీసుకున్నారు. విచారణ సమయంలో యాచారం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నిలిచిన ధాన్యం క్రయవిక్రయాలు

ఐదు రోజులుగా ఈ-నామ్ సర్వర్‌లో సమస్య

ఓపెన వేలం పద్ధతిలో కొనుగోళ్లు ● నష్టపోతున్నామన్న రైతులు



వ్యవసాయ మార్కెట్ కార్యాలయం

తాండూరు,అక్టోబర్ 25 (ఆంధ్రజ్యోతి): జాతీయ వ్యవసాయ మార్కెట్ ఈ-నామ్ సర్వర్‌లో సమస్యతో ఆన్‌లైన్‌లో వ్యవసాయ పంటల క్రయవిక్రయాలు నిలిచి పోయాయి. దీంతో తాండూరు వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారులు పాత పద్ధతిలో ఓపెన్ ఆక్షన్(వేలం) ద్వారా వ్యాపారం నిర్వహించేలా మార్కెటింగ్ శాఖ ఆదేశాలు ఇచ్చింది. ప్రస్తుతం తాండూరు మార్కెట్‌లో మినుములు, పెసర్లు, సోయబీన్ క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. వ్యాపారులంతా ఒకచోటకు చేరి వేలం పద్ధతిలో పంటలను కొనుగోలు చేస్తున్నారు. ఈ పద్ధతి వల్ల రైతులకు అనుకున్న ధర లభించడం లేదని వాపోతున్నారు. అదే ఆన్‌లైన్‌లో ఈ నామ్ పద్ధతిన క్రయ విక్రయాలు జరిగితే వ్యాపారులు వేరువేరుగా ఆన్‌లైన్‌లో ధరలను కోడ్ చేసి కోనుగోలు చేసే అవకాశం ఉంటుంది. దీని వల్ల రైతులకు లబ్ధి చేకూరుతుంది. తాండూరు మార్కెట్‌లో మినుముల ధర రూ. 5వేల నుంచి రూ.8,430, పెసర్లు రూ. 6,507 నుంచి రూ.7,600 సోయబిన్ రూ.4,131 - రూ. 4300 వరకు ధర పలుకుతోంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పండించిన పంటల దిగుబడి తగ్గిందని రైతులు వాపోతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ధరలో కూడా భారీ వ్యత్యాసం ఉంది. గరిష్ఠంగా ధర గతే డాది రూ. 10వేల పైచిలుకు ఉండగా ఈ ఏడాది ఏ పంటకు అయిన రూ. 8 వేల లోపు ఉందని రైతులు వాపోతున్నారు. అయితే ఈ నామ్ సర్వర్ ప్రాబ్లం తాత్కాలికమని అప్పటి వరకు ఓపెన్ మార్కెట్ ధర క్రయ విక్రయాలు జరుగుతాయని సర్వర్ సమస్య తీరగానే తిరిగి ఈ నామ్ పద్ధతిని క్రయ విక్రయాలు జరుగుతాయని మార్కెట్ అధికారులు తెలిపారు.

రిజర్వేషన్లపై అభ్యర్థనలు చేసుకోవచ్చు

జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారిణి ఇందిర

మేడ్చల్ ప్రతినిధి, అక్టోబర్ 25(ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి గల పార్టీలు, ప్రజల నుంచి వినతులు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపనలను స్వీకరించడానికి నిర్ణయించినట్ల జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఆర్. ఇందిర శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నవంబర్ 13 వరకు అన్ని పని దినాలలో కార్యాలయాల వేళల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీసీ కమిషన్ కార్యాలయం, ఖైరతాబాద్‌లో దాఖలు చేయాలన్నారు. తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుల బృందం నవంబర్ 7న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ విచారణ నిర్వహిస్తుందన్నారు. ఇందులో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీసీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం పాల్గొంటుందన్నారు. అభ్యర్థులు మెటీరియల్‌తో పాటు సాక్ష్యాలను వారి సంబంధిత కేసులను పేర్కొంటూ స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనవచ్చునని ఆమె వివరించారు. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి సమాచారం కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణ.జీవోవీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చునన్నారు.

పోలీస్ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉందాం: ఎస్పీ

వికారాబాద్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పోలీస్ అమరవీరుల కుటుంబసభ్యులకు మనం అందరం అండగా ఉందామని ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైకిల్‌ర్యాలీ, 3కే రన్ నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని డీటీసీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారిని గౌరవించుకుందామన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, మురళీధర్ , డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్‌డీఎస్పీ వీరేశ్, సీఐలు, ఎస్ఐలు, వాకర్ అసోసియేషన్ సభ్యులు తస్వర్‌అలీ, హఫీజ్ పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశం మాట్లాడుతున్న జేఏసీ అధ్యక్షుడు మల్లేశం

ప్రభుత్వం ఆర్‌ఎంపీలను గుర్తించాలి

రాష్ట్ర ఆర్‌ఎంపీల జేఏసీ అధ్యక్షుడు మల్లేశం

శామీర్‌పేట, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌ఎంపీలపై పైశాచిక దాడులకు పాల్పడుతూ రైడింగ్‌లు చేయిస్తుందని రాష్ట్ర ఆర్‌ఎంపీల జేఏసీ అధ్యక్షుడు మల్లేశం ఆరోపించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం, అలియాబాద్ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్లో రాష్ట్రస్థాయి ఆర్‌ఎంపీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎంపీలను గుర్తించి వారికి ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో సుమారు 50 వేల మంది ఆర్‌ఎంపీలు గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక సీఎం కేసీఆర్‌కు పలుమార్లు వినతులు చేసిన ఆయన సర్టిఫికెట్‌లు ఇవ్వలేదని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆర్‌ఎంపీలపై దాడులు చేపడుతుందని, రైడింగ్‌ల పేరిట కేసులు నమోదు చేసి జైళ్లో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యల వలన ఆర్‌ఎంపీల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పల్లె దవాఖాన, బస్తీ దవాఖానాల్లో డాక్టర్లుగా ఆర్‌ఎంపీలను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మా డిమాండ్లను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీడబ్ల్యూఏ ప్రెసిడెంట్ ఎండీ హుస్సేన్, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్‌ఎంపీలు పాల్గొన్నారు.



ఆర్డర్ కాపీలను అందుకున్న అభ్యర్థులు

కేజీబీవీల్లో ముగిసిన భర్తీ ప్రక్రియ

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న కాంట్రాక్టు టీచింగ్ స్టాఫ్ సీఆర్టీలు-7, పీజీ సీఆర్టీలు-8, పీఈటీలు-2 పోస్టులకు 2023 మెరిట్ లిస్ట్ ఆధారంగా భర్తీ చేశారు. శుక్రవారం అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్ కాపీలను డీఈవో సుశీందర్‌రావు అందజేశారు.

పశుగణనకు శ్రీకారం

ప్రారంభించిన కలెక్టర్ గౌతమ్




పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ గౌతమ్, తదితరులు

మేడ్చల్ ప్రతినిధి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి) : కేంద్ర, ప్రభుత్వ పాడి, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమానికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అధికారుల శ్రీకారం చుట్టారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ గౌతమ్ ప్రారంభించారు. నాలుగు నెలల పాటు నిర్వహించనున్న కార్యక్రమంలో పాడి పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, కుక్కలు, కోళ్లు తదితర 16 రకాల జంతువుల లెక్కలను పక్కాగా సేకరించనున్నారు. ఇందుకు రైతులంతా సహకరించాలని సూచించారు. పశుసంవర్ధకశాఖ అధికారులతో పాటు గోపాల మిత్రలు, ఇతర ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని కూడా ఈగణనలో వినియోగించనున్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి టి.సుధాకర్, సహాయ సంచాలకులు ప్రభు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే జిల్లాలో గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్ష జరుగుతున్న కేంద్రాలను కలెక్టర్ గౌతమ్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పాడిరైతులు సహకరించాలి

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ కుమార్



పశువులకాపారులతో మాట్లాడుతున్న జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్‌కుమార్

చేవెళ్ల, అక్టోబరు 25: గ్రామాల్లో పశుగణన చేపట్టేందుకు వచ్చే పశువైద్యులకు సహరించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ కుమార్ రైతులను కోరారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో పశుగణన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుగణన నాలుగు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. ప్రతీ 5 సంవత్సరాలకు ఒకసారి దేశం మొత్తం పశుగణన చేస్తారన్నారు. దీంతో దేశంలో ఎన్ని ఆవులు, గేదెలు, ఎద్దులు, గొర్రెలు, మేకలు, పందులు, నాటుకోళ్లు ఇతర పెంపుడు జంతువులు ఉన్నాయో లెక్క తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో పశువైద్యులు తిరుపతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

కొత్త ఏడాదిలోనే..

(5వ పేజీ తరువాయి)

తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలు ముగిసిన తరువాత జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు కూడా నిర్వహించాలని సర్కార్ భావిస్తోంది. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఆలస్యమైతే దీనికి అనుగుణంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు కూడా ఆలస్యమవుతాయి.

తగ్గిన పంచాయతీల సంఖ్య

ఇదిలా ఉంటే ప్రభుత్వం జీహెచ్‌ఎంసీని మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందులో భాగంగా ఔటర్ రింగురోడ్డుకు ఇరువైపులా ఉన్న గ్రామాలను తొలుత సమీపంలోని పురపాలికల్లో కలిపి తరువాత వాటిని జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల ఔటర్ రింగురోడ్డుకు ఇరువైపులా ఆనుకుని ఉన్న మొత్తం నగర శివార్లలోని 51 గ్రామాలను విలీనం చేయగా ఇందులో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 39 గ్రామాలు ఉన్నాయి. ఇందులో మేడ్చల్ జిల్లా పరిధిలో 28 గ్రామాలు ఉండగా రంగారెడ్డి జిల్లా పరిధిలో 21 గ్రామాలను విలీనం చేశారు. శివారుల్లోని గ్రామాలను సమీపంలోని పురపాలికల్లో విలీనం చేయడంతో మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో పంచాయతీల సంఖ్య తగ్గింది.

మేడ్చల్ జిల్లా పరిషత్ ఉంటుందా?

ఔటర్‌కు ఆనుకుని ఉన్న శివార్లలోని గ్రామాలను సమీప పురపాలికల్లో విలీనం చేయడంతో మేడ్చల్ జిల్లా పరిషత్ ఉనికి ప్రశ్నార్థకమైంది. పురపాలికల్లో విలీనం అనంతరం మేడ్చల్‌లో కేవలం 3 మండలాల్లో 34 గ్రామ పంచాయతీలే మిగిలాయి. కేవలం 64వేల మంది గ్రామీణ ఓటర్లు ఉన్నారు. దీంతో జిల్లా పరిషత్ విషయంలో ప్రభుత్వం ఏం చేస్తుందనే దానిపై సందిగ్ధం నెలకొంది. ఇపుడు ఉన్న పరిస్థితులకు అనుగుణంగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగితే కేవలం ముగ్గురు జెడ్పీటీసీలతో జిల్లా పరిషత్ ఏర్పాటు కావాల్సి ఉంటుంది. ఈ పదవికి ముగ్గురూ పోటీ పడితే పరిస్థితి ఏమిటో తెలియడం లేదు. అనాధికారిక సమాచారం మేరకు నియోజకవర్గాల పునర్విభజన వరకు జిల్లాల్లో మార్పులు చేయకూడదని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. దీంతో జిల్లా పరిషత్ ఎన్నికలు ముగిసిన తరువాత ప్రత్యేక పాలన తీసుకువస్తారనే ప్రచారం సాగుతోంది.

జిల్లాల వారీగా ఓటర్లు, పంచాయతీల వివరాలు

	రంగారెడ్డి	మేడ్చల్	వికారాబాద్
మండలాలు	21	3	18
పంచాయతీలు	549	34	585
వార్డులు	4,896	320	4,982
పురుష ఓటర్లు	3,99,404	32,402	3,32,038
మహిళా ఓటర్లు	3,95,216	31,992	3,39,885
ఇతరులు	33	03	17
మొత్తం	7,94,653	64,397	6,72,940

మూడు విడతలుగా ఎన్నికలు

పంచాయతీ ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ఇంతకు ముందు ప్రకటించింది. అధికారులు సైతం ఇందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యారు. ఎన్నికల సిబ్బందితో కూడా క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. అంతకు మించి ఉంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తారు. కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీల్లో కూడా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 200 మంది వరకు ఓటర్లు ఉన్న చోట ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక పోలింగ్ అధికారి ఉంటారు. అలాగే 201 నుంచి 400 వరకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ అధికారులు, 401 నుంచి 650 ఉన్న చోట ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారుల చొప్పున నియమిస్తున్నారు.

పరిగి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పరశురాంరెడ్డి!


పరశురాంరెడ్డి

పరిగి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా సయ్యద్‌పల్లి గ్రామానికి చెందిన బి.పరశురాంరెడ్డి పేరు ఖరారైంది. పరిగి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి కోసం చాలా మంది నాయకులు పోటీ పడ్డారు. గత రెండు, మూడు రోజులుగా పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి పార్టీ శ్రేణులతో వేర్వేరుగా పలుదపాలుగా చర్చించారు. పరిశీలనలో ఐదారుగురి పేర్లు ఉన్నప్పటికీ చివరికి పరశురాంరెడ్డిని ఖరారు చేశారు. పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న పరశురాంరెడ్డి మండలంలో పార్టీ పటిష్టతకు కృషి చేశారు. జిల్లాలోనే ఎక్కువగా 16 వేలకుపై పార్టీ సభ్యత్వాలను చేయించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో ప్రశంసలు పొందారు. సీనియర్ నాయకుడిగా పేరున్న సయ్యద్ అశ్రప్, అతడి తమ్ముడు సర్వర్‌కు వైస్ ఛైర్మన్ పదవి దక్కే అవకాశం ఉంది.

బొడ్రాయి ఉత్సవాలు ప్రారంభం

కులకచర్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంతారంలో బొడ్రాయి ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. గ్రామస్థులు ఉత్సవాలను ప్రారంభించి పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న గ్రామస్థులు

శిథిలావస్థలో ప్రాథమిక పాఠశాల



శిథిలావస్థలో మైతాబ్‌ఖాన్‌గూడ ప్రాథమికపాఠశాల, బీటలు వారిన గోడ→

నవాబుపేట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మైతాబ్‌ఖాన్‌గూడ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉంది. ఈ పరిస్థితిపై ఏళ్లుగా గత ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసినానేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురిస్తే పాఠశాల చిత్తడిగా మారుతోంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంతో విద్యాబోధన చేయాల్సివస్తోందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఈ ప్రభుత్వం అయినా స్పందించి నూతన పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలని గ్రామస్తులు విన్నవించారు.

సమస్యను స్పీకర్ దృష్టికి తీసుకెళ్తాం



గ్రామంలో పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. గ్రామంలో ఉన్న పలు సమస్యలను మంత్రి శ్రీధర్‌బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు విన్నవించి పాఠశాల భవనం మంజూరుకు కృషి చేస్తాం. **- మాజీ సర్పంచ్ అనితా రంగారెడ్డి**

కేసీఆర్, కేటీఆర్ గజినీలు

(5వ పేజీ తరువాయి)

ముందుకు ప్రభుత్వం వెళుతుందన్నారు. త్వరలో డ్వాక్రా గ్రూపులకు రూ.10 లక్షలు మిత్తి లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వుడాతో వికారాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధి చెందుతుందని, దీని పరిధిలోకి నాలుగు మునిసిపాలిటీలు, 493 గ్రామాలు వస్తాయన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3600 ఇళ్లను మంజూరు చేశారని, స్పీకర్ నియోజకవర్గం కాబట్టి వికారాబాద్‌కు 7వేల ఇండ్లు తీసుకొస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో బెల్టుషాపులు ఎత్తివేసే విధంగా ప్రయత్నం చేస్తానని, డిసెంబరు 9 నాటికి అర్హులైన రెండు లక్షల రూపాయల వరకు రుణాలు ఉన్న వారికి రుణమాఫీ పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ 10ఏళ్ల పాలనలో తెల్ల రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి ప్రజలను కులాలు, మతాల వారిగా విడగొట్టడానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ గురుకులాలను వేర్వేరుగా ఏర్పాటు చేశారన్నారు. కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అందరూ కలిసి ఉండాలని ప్రతి నియోజకవర్గంలో రూ. 170 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక పోతే స్థానిక ఎంపీడీవో కార్యాలయం, మునిసిపాలిటీలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ కేంద్రాలను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డీవో వాసుచంద్ర, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు మహిపాల్‌రెడ్డి, ఎర్రవల్లి జాఫర్, వేమారెడ్డి, గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వికారాబాద్ పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీ సమీపంలో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను స్పీకర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ, ప్రతాప్‌సింగారంలో శుక్రవారం ఆయన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2,320, కామన్ రకానికిరూ.2,300 చెల్లిస్తున్నట్లు తెలిపారు. ధాన్యంను దళారులకు విక్రయించి మోస పోవద్దని తెలిపారు. సకాలంలో గన్నీలు, రవాణ సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల డీఎం సుగుణ బాయి, పోచారం మున్సిపల్ ఛైర్మన్ కొండల్‌రెడ్డి, తహసీల్దార్ డీఎస్ రజిని రెడ్యానాయక్, రామిరెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మేడ్చల్ టౌన్: మేడ్చల్ మున్సిపల్ పూడూరు సహకార సంఘంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఛైర్మన్ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ మద్దతు ధరతో పాటు బోనస్‌గా రూ500 చెల్లిస్తున్నట్లు సొసైటీ ఛైర్మన్ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం పాలక వర్గం, అధికారులు పాల్గొన్నారు.

దిగివచ్చిన ఏఈవోలు

(5వ పేజీ తరువాయి)

శుక్రవారం నుంచి డిజిటల్ క్రాప్ సర్వేను ప్రారంభించారు. కాగా 15 రోజులుగా ఏఈవోలు విధుల్లో పాల్గొంటున్నప్పటికీ అటెండెన్స్ మాత్రం పడటం లేదు. గతంలో రైతువేదికలు లేదా క్లస్టర్లలోని కార్యాలయాలకు వెళ్లే ఏఈవోలు హాజరు వేసుకునే అవకాశం ఉండేది. డిజిటల్ క్రాప్ సర్వే అంశం తెరపైకి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఈ విధానానికి స్వస్తి పలికింది. డిజిటల్ క్రాప్ సర్వే యాప్ డౌన్‌లోడ్ చేసుకుని లింక్ ద్వారా హాజరు వేసుకునే విధానాన్ని ప్రవేశపెట్టింది. పదిహేను రోజుల నుంచిఏఈఓలు సర్వేకు వ్యతిరేకంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోకపోవడంతో అయా క్లస్టర్ల ద్వారా వీరు విధుల్లో లేనట్లు పరిగణించారు. పదిహేను రోజుల నుండి తాము విధులకు హాజరై అన్ని పనులు చేస్తున్నా.. ఒక్క సర్వేలో పాల్గొనకుంటే విధుల్లో పాల్గొననట్లు ఎలా పరిగణిస్తారని ఏఈవోలు ప్రశ్నిస్తున్నారు. డిజిటల్ క్రాప్ సర్వే యాప్‌ను వెంటనే డౌన్‌లోడు చేసుకుని సర్వే ప్రారంభించడంతో దాదాపు పనిచేసిన పదిహేను రోజులను కూడా ఆమోదించాలని ఏఈవోలు కోరుతున్నారు.

నరికిన చెట్ల పరిశీలన


చెట్లను పరిశీలిస్తున్న ఫారెస్ట్ రేంజర్

బషీరాబాద్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): అటవీ భూముల్లో ఆక్రమణలు ఆగడంలేదు. ఓ వైపు అధికారులు ఎప్పటికప్పుడూ దృష్టి సారిస్తూ అడ్డుకుంటున్నా చెట్లను నరికి కబ్జాలకు యత్నిస్తున్నారు. తాజాగా బషీరాబాద్ మండలంలోని కొత్లాపూర్ శివారు అటవీ ప్రాంతంలో రెండు, మూడు రోజులుగా స్థానికులు కొందరు అటవీ భూముల కబ్జాకు చెట్లను నరకడంపై సమాచారం అందుకున్న తాండూరు ఫారెస్ట్ రేంజి అధికారిణి శ్రీదేవిసరస్వతి, సెక్షన్ అధికారులు స్నేహశ్రీ, ఫీర్యానాయక్, బీట్ అధికారి మల్లప్ప శుక్రవారం అటవీ ప్రాంతాన్ని సందర్శించారు. రేంజర్ అధికార సిబ్బందితో చర్చించి చెట్ల నరికివేతకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. అటవీ ప్రాంతంలో చెట్లను నరికి భూ కబ్జాకు యత్నించిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

● మరొకరికి గాయాలు

మూడుచింతలపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా కార్ఖానాగడ్డకు చెందిన షేక్ సక్లిన్ అతని స్నేహితుడు మహమ్మద్ ఫుర్ఖాన్‌లు టీఎస్ 10 ఈఎక్స్ 7515 గల యాక్టీవా బైక్‌పై కరీంనగర్ నుంచి మెహదీపట్నంకు వెళ్తున్నారు. మార్గమధ్యలో ఓఆర్ఆర్ వద్ద ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేసే క్రమంలో బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని ఆర్టీసీ బస్సు వెనుక టైర్ కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో సక్లిన్ తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. గాయాలపాలైన ఫుర్ఖాన్‌ను చికిత్స నిమిత్తం తరలించారు. గాయాలయ్యాయి. తగిలాయి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సక్లిన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి.. 10 మందిపై కేసు

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): పేకాట శిబిరంపై పోలీసులు దాడిచేసి 10మందిని అరెస్టు చేసి రూ. నగదు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సీఐ రాజు వర్మ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోచారం మున్సిపల్, కొర్రెముల-ప్రతాప్ సింగారం రోడ్డులో ఉప్పల్‌కు చెందిన నాగార్జున్ ఫాంహౌస్‌లో శుక్రవారం మధ్యాహ్నం 10మంది పేకాడుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు దాడిచేశారు. ఈ దాడిలో ఉప్పల్‌కు చెందిన ప్రభాకర్‌రెడ్డి, నాగార్జున్, ఉప్పల్ డిపోకు చెందిన ప్రవీణ్‌రెడ్డి, బోడుప్పల్‌కు చెందిన రందీప్‌రెడ్డి, రామిరెడ్డి, తిరుపతిరెడ్డి, మేడిపల్లికి చెందిన సుధాకర్‌రెడ్డి, రామిరెడ్డి, సరూర్‌నగర్‌కు చెందిన సత్యనారాయణ, ఫీర్జాదిగూడకు చెందిన కేవీ రెడ్డిలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.67,630 నగదుతో పాటు ఐదు సెల్‌ఫోన్లు, రెండు కార్డ్స్ సెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నగదు, సెల్‌ఫోన్ అపహరణ

ఘట్‌కేసర్ రూరల్ అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నిద్రిస్తున్న లారీ డ్రైవర్ జేబులో నుంచి నగదు, సెల్‌ఫోన్ అపహరించుకెళ్లిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నల్లగొండ టౌన్‌కు చెందిన నాగరాజు(25) ములుగు నుంచి ఇసుకలారీ లోడు హైదరాబాద్‌కు వెళుతుండగా శుక్రవారం తెల్లవారుజామున ఘట్‌కేసర్ మైసమ్మగుట్ట సమీపంపలోకి రాగానే లారీని రోడ్డు పక్కన పార్క్ చేసి పడుకున్నాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని దుండగులు నాగరాజు జేబులోని రూ.5 వేల నగదు, సెల్‌ఫోన్ అపహరించుకెళ్లారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

టపాసుల దుకాణదారులు అనుమతి తీసుకోవాలి

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా తాత్కాలికంగా టపాసుల దుకాణం నిర్వహించేవారు పోలీసుల నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఘట్‌కేసర్ సీఐ పి.పరశురాం తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం టపాసుల దుకాణందారులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఐలు నర్సింహా, శ్రీకాంత్, శేఖర్, టపాసుల దుకాణందారులు పాల్గొన్నారు.

లిటిల్‌బడ్డి స్కూల్‌కు నోటీసులు

పరిగి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లిటిల్‌బడి స్కూల్‌కు అనుమతి లేదని పరిగి ఎంఈవో గోపాల్ తెలిపారు. రెండేళుగా అనుమతి లేకుండా పాఠశాలను నిర్వహిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. కనీసం ఓపెన్ పర్మీషన్ కూడా లేదన్నారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాల యజమాన్యానికి నోటీసులు అందజేశామని తెలిపారు.

రైతుబంధు అమలులో ప్రభుత్వం విఫలం


బీజేపీ మండల ఇన్‌చార్జి రామకృష్ణారెడ్డి

నవాబుపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రైతుబంధు అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల ఇన్‌చార్జి రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కల్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం ఇస్తామని మోసం చేశారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు.

రేపు స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ

● హాజరు కానున్న గోరటి వెంకన్న

పూడూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంకల్‌లో రేపు(ఆదివారం) స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ చేయనున్నట్లు గ్రామ శ్రీ వీరభద్ర యూత్ అధ్యక్షుడు రఘు పంతులు, జనరల్ సెక్రెటరీ సంతోష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11గంటలకు కంకల్ గ్రామంలో జరిగే ఈ విగ్రహ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రజాకవి, గాయకుడు గోరెటి వెంకన్న హాజరవుతున్నట్లు వివరించారు.

మోడల్ స్కూల్‌లో వ్యాసరచన పోటీలు

తాండూరు రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఐనెల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు శుక్రవారం విద్యార్థులకు 'విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

నిరంతర శ్రమతోనే లక్ష్య సాధన

కీసర రూరల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): నిరంతర శ్రమతోనే లక్ష్య సాధన సాధ్యమని ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ప్రొఫెసర్ జహంగీర్ అన్నారు. నాగారం మన్సిపాలిటీ రాంపల్లిలోని కేజీఆర్ కళాశాలలో శుక్రవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రొగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ గోవింద్‌రెడ్డి, డైరెక్టర్ ప్రొఫెసర్ రమణారావు, కళాశాల సెక్రటరీ నితిన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలి

బొంరాస్‌పేట్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడిచర్ల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో 81మంది విద్యార్థులు ఉండగా ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్థులుశనివారం కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.

పంచాయతీ రికార్డులు పక్కాగా ఉండాలి

బషీరాబాద్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ లెక్కలు, రికార్డులు పక్కాగా ఉండాలని గ్రామ ప్రత్యేకాధికారి, బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేష్ అన్నారు. మండలంలోని మంతన్‌గౌడ్ గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. వార్డుల్లో కలియతిరిగి పారిశుధ్య పనులను, పంచాయతీలో రికార్డులను పరిశీలించారు.


న్యూస్ బాక్స్

అభివృద్ధికి నిధులివ్వండి


డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

తాండూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో శుక్రవారం డిప్యూటీ సీఎంతో సమావేశమై పలు ఆర్థికపరమైన అంశాలపై చర్చించారు. పూర్తిగా వెనుకబడిన తాండూరు నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని కోరారు.

పరిగి ఆర్టీసీ డిపోలో గ్యార్మీ ఉత్సవాలు


ప్రార్థనలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పరిగి ఆర్టీసీ డిపోలో గ్యార్మీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ డిపోలోని మైనార్టీ ఉద్యోగులతోపాటు ఇతరులు కూడా పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ గ్యార్మీ ఉత్సవంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డిలు వేర్వేరు సమయాల్లో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఎం.అశోక్, కె.హన్మంత్‌ముదిరాజ్, ఆంజనేయులు, ఏ.సురేందర్, ప్రవీణ్‌రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వ చీఫ్‌విప్ పరామర్శ


యాలాల: బాధితులను పరామర్శిస్తున్న మహేందర్‌రెడ్డి

తాండూరు, అక్టోబర్ 25 (ఆంధ్రజ్యోతి):కొంత కాలంగా అనారోగ్య పరిస్థితుల వల్ల ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన హోంగార్డు కుటుంబాన్ని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి పరామర్శించారు. గొల్ల చెరువు సమీపంలో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి లింగయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహేందర్‌రెడ్డి వెంట స్థానిక రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ జుబేర్‌లాల, మాజీ ఎంపీపీ పురుషోత్తంరావు ఉన్నారు.

యాలాల: మండల కేంద్రంలో ఆరు రోజుల కిందట గుండెపోటుతో మృతి చెందిన ఈడ్గి బచ్చమ్మ కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మృతురాలి కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఆయన వెంట నాయకులు తదితరులు ఉన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

మేడ్చల్ టౌన్, అక్టోబరు 25: స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ ఆధ్వర్యంలో శుక్రవారం మేడ్చల్‌లో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.

మత్స్యకారులను ఆదుకుంటాం


తాండూరు రూరల్: అల్లాపూర్ చెరువులో చేపలు వదులుతున్న నాయకులు

పరిగి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారులను అన్ని విధాలా ఆదుకుంటుందని పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగి పరిధిలోని వెన్నాచేడ్, సాలార్‌నగర్ చెరువుల్లో శుక్రవారం చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేప పిల్లలను వందశాతం రాయితీపై ప్రభుత్వమే సరఫరా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధానకార్యదర్శి కె.హన్మంత్‌ముదిరాజ్, నాయకులు జితేందర్ రెడ్డి, కేఎం నారాయణ, గోపాల్ పాల్గొన్నారు.

ప్రతీ గ్రామానికి బీటీరోడ్డు వచ్చేలా కృషి

పూడూరు: ప్రతీ మారుమూల గ్రామానికి బీటీ రోడ్డు వచ్చేలా కృషి చేస్తానని పరిగి ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని కెరవెళ్లి, దేవనోనిగూడ బీటీ రోడ్డును శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు, నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ సతీష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సురేందర్, నాయకులు ఆనంద్, నారాయణ, మోహిన్‌పాషా, అలీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం

తాండూరు రూరల్: సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరుగుతోందని మత్స్యశాఖ సంఘం జిల్లా అధ్యక్షుడు అగ్గనూరు శ్రీధర్ అన్నారు. మండలంలోని అల్లాపూర్ ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తాండూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాల్‌రెడ్డితో కలిసి 78వేల చేపపిల్లలను వదిలారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి గెలిచిన తర్వాత అన్ని విధాలుగా తాండూరు ప్రాంత అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జర్నప్ప, ఆజ్మత్‌అలీ, రాములు, భీమప్ప, నర్సింహులు, నర్సింహులు, వెంకటేష్ పాల్గొన్నారు.

మేడ్చల్ టౌన్: పూడూరు చెరువులో శుక్రవారం ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసిన చేప పిల్లలను స్థానిక మత్స్యకారులు వదిలారు. వర్షాకాలం అనంతరం చెరువులో నీటి మట్టం పెరగటంతో సుమారు 70వేల చప పిల్లలను వదిలామని ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షుడు ఎం.నాగరాజు ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు జి.పరమేష్, ఎస్.శ్రీరామ్, ఎస్.శ్రావణ్, పాండు, శ్రీనివాస్, గోపాల్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఎదులాబాద్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో సంగీతం, ఫైన్ ఆర్ట్స్ నేర్పే అధ్యాపకులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మధులత శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2024-2025 విద్యాసంవత్సరానికి గానూ ఆసక్తిగల శిక్షణ ఇచ్చే అధ్యాపకులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నేటి నుంచి 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని, వచ్చే నెల 4న ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు. వివరాలకు ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల లోపు 7995010640 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

దళిత బాలుడిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

నవాబుపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో అంబేద్కర్ ఫొటోను స్టేటస్‌గా పెట్టుకున్న బాలుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత సంఘం మండల నాయకులు శివకుమార్, చంద్రశేఖర్ జాన్ తదితరులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నేడు సామాజిక తనిఖీ బహిరంగ సభ

నవాబుపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సామాజిక తనిఖీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనురాధ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు జరిగే సామాజిక తనిఖీ బహిరంగ సభలో మండల స్థాయి అధికారులు పాల్గొననున్నట్లు ఆమె తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

మేడ్చల్ టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): అత్వేల్లి సబ్‌స్టేషన్ పరిధిలో చేపడుతున్న మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

సంతోషిమాత ఆలయంలో భగవద్గీత పారాయణం


సంతోషి మాత ఆలయంలో భగవద్గీత పారాయణం చదువుతున్న భక్తులు

వికారాబాద్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : వికారాబాద్ పట్టణం శివరాంనగర్ కాలనీలో వెలిసిన సంతోషి మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా నిర్వాహకులు ఆలయంలో భగవద్గీత, విష్ణు సహస్రనామ, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు.

సంక్షిప్తంగా..

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌కు సన్మానం

బొంరాస్‌పేట్: జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. మాజీ వైస్ ఎంపీపీ దేశ్యానాయక్ తదితరులు శుక్రవారం ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జయకృష్ణ, నర్సింహులుగౌడ్, వెంకట్రాములుగౌడ్ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

పూడూరు: చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూదన రెడ్డి శుక్రవారం బీజాపూర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై రంబుల్ స్ట్రిప్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్, స్టండ్స్, సూచిక పట్టీలను వేయించారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మేడ్చల్ టౌన్: మేడ్చల్‌లోని చెందిన యూనివర్సెల్ 369 కరాటే అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే పోటీల్లో 150 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బంగారు పతకాలతో పాటు, గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.సాయికుమార్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

కులకచర్ల: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్ రెడ్డి తెలిపారు. మండలంలోని చాపలగూడెంలో శుక్రవారం ఎన్నికల హామీల్లో భాగంగా లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేశారు.

108 వాహనాల తనిఖీ

మేడ్చల్ టౌన్: ప్రజలకు అత్యవసర సేవలు అందించే 108 వాహనాల నిర్వాహణను ఆ సంస్థ అధికారులు మేడ్చల్‌లో శుక్రవారం తనిఖీ చేశారు. వాహనాల్లో మందులు, వైద్య పరికరాలు, రికార్డులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అధికారులు విజేందర్ పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

కొడంగల్: శ్రీ సత్యసాయి భజన మండలి కొడంగల్, నానక్‌రామ్‌గూడ శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సత్యసాయి సేవా సమితి సభ్యులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వికారాబాద్‌కు బస్సు సౌకర్యం

బొంరాస్‌పేట్: పీఏసీఎస్ ఛైర్మన్ జయకృష్ణ కోరిక మేరకు శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్‌రెడ్డి బొంరాస్‌పేట్‌లో బస్సును ప్రారంభించారు. ఈబస్సు కొడంగల్ మీదుగా బొంరాస్‌పేట్ నుంచి వికారాబాద్ వరకు వెళ్లనుంది.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

బొంరాస్‌పేట్: మండలంలోని టేకులగడ్డతండా ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏఎన్ఎం, ఆశావర్కర్ ప్రియాంక ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గౌరారం గోపాల్ పాల్గొన్నారు.